# ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 1, ప్రజాజ్యోతి :**ఎన్నికల సమయంలో ప్రతి ఒక్క హామీని ప్రజల ఆశీర్వాదాలతో నల్గొండ ప్రజా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని మర్రిగూడెం, పోలారం, పోచారం, బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్టా, మసివాగు, మొండితోగు గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే అనేక అభివృద్ధి, మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 2 | జులై | 2025 ◆ పేజీలు : 6

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పు

- గాయాల పునరుద్ధరణకు ప్లాస్మా, మూలకణాల థెరపీలు
- తక్కువ వ్యయంతో ఆశాజనక ఫలితాలు
- దేశం, రాష్ట్రంలో అతి వేగంగా అభివృద్ధి
- ఇక మన జిల్లాలోను అందుబాటులో ..
- విజయవంతమైన న్యూలైఫ్ హాస్పిటల్ బృందం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జులై 1 (ప్రజా జ్యోతి):**
కాలం గడిచేకొద్దీ మనిషి శరీరం ఆరోగ్యంగా ఉండాలన్న ఆకాంక్షకు ఆధునిక వైద్య రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. గాయాల పునరుద్ధరణలో ఇప్పటివరకు వేసే పాలస్టీలు, శస్త్రచికిత్సలు మొద లైన సాంప్రదాయ చికిత్సలకు ఇక కలం చెల్లింది. వాటి స్థానాన్ని ఇప్పుడు ప్లాస్మా (పిఆర్పి), మూలకణ (స్టెమ్ సెల్) ల చికిత్సలు ఆక్రమిస్తున్నాయి. అంతర్జాతీయంగా ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న ఈ చికిత్సా విధానాలు 2 లో..

# చేపల బోన్ లెస్ కట్ విధానం పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ద్వారా ఆదాయ మార్గాలను వివరించిన కలెక్టర్

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 1, ప్రజా జ్యోతి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్‌వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి "చేపలను బోన్ లెస్ గా (ముళ్లు లేకుండా) తయారు చేసే విధానం" పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్ లెస్ గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, ఎస్ హెచ్ జి తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్ లెస్ చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు. బోన్ లెస్ చేప ముక్కల మిగతా 2 లో...

# ఇంత దౌర్జన్యమా ... నీకేం సంబంధం అని కూలగొట్టిస్తావు

- పేద ప్రజల జీవితాలతో ఆటలా ...
- తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి.
- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.





**భద్రాచలం టౌన్, జులై 1 (ప్రజాజ్యోతి):**గత ఇరవై సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం నిర్వహించుకుంటున్న వారిపై దౌర్జన్యం చేసి ఆ షాపులను కూల్చి వేస్తున్న భద్రాచలం పట్టణానికి 2 లో...

# కనిపించే దైవం.. వైద్యులు

- బుడగం శ్రీనివాస్ , సరెళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్



**భద్రాచలం ,జూలై 1,ప్రజాజ్యోతి :** వైద్యులను రోగులు కనిపించే దైవంగా భావిస్తారని,డివిజన్ కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ , ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్‌లు అన్నారు . డాక్టర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం యం యల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు లతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులు పానుగంటి అజిత్ రెడ్డి ,మోహనరావు , 2 లో...

# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పు

(మొదటి పేజీ తరువాయి...)

మన దేశం, రాష్ట్రంలో కూడా అతి వేగంగా అభివృద్ధి చెందుతు న్నాయి. ఆసక్తికరంగా మన జిల్లాలోను ఈ తరహా వైద్యం అందుబాటులో ఉండడం విశేషం.

### ప్లాస్మా థెరపీ ...

రోగి రక్తం ద్వారానే గాయం నయం చేసే పద్ధతిని ప్లాస్మా ధేరపి 'పిఆర్పి' [ప్లేట్లేట్ రిచ్ ప్లాస్మా] అంటారు. ఈ థెరపీ పద్ధతిలో రోగి స్వంత రక్తాన్ని తీసుకుని, దాని నుంచి ప్రత్యేకంగా ప్లేట్ లెట్లు, గ్రోత్ ఫ్యాక్టర్లతో ఉన్న ప్లాస్మాను వేరు చేస్తారు. దీన్ని గాయపడిన చోట ఇంజెక్ట్ చేస్తే, శరీర శాస్త్ర ప్రక్రియలు వేగంగా పనిలో పడతాయి. ఆ గాయాలు త్వరిత గతిన మానేందుకు అత్యంత కీలకంగా ఈ కణాలు నేరుగా దోహదపడుతాయి. ఇది సహజంగా శరీరమే తనను తాను నయం చేసుకునేలా ప్రోత్సహించే సాంకేతికత ప్రక్రియ. సాధారణ గాయాలు , ప్రమాదాలు జరిగినప్పుడు గాయం త్వరగా మానేందుకు.. క్రీడాకారులు, వృద్ధులు, ఆపరేషన్ల తర్వాత నెమ్మదిగా కోలుకునేవారికి ఇది ఓ వరంలా మారుతోంది.

### మూలకణాల థెరపీ..

ఇంకొక వైపు, మూలకణాల చికిత్స (స్టెమ్ సెల్ థెరపీ) మరింత లోతైన ప్రయోజనాలు కలిగించగలదని నిపుణులు చెబుతున్నారు. రోగి శరీరంలోని బోన్ మారో లేదా కొవ్వు కణాల నుండి తీసిన మూలకణాలను గాయపడిన భాగంలోకి ఇంజెక్ట్ చేస్తే, అవి అక్కడి కణాలుగా మారి శరీర భాగాన్ని తిరిగి పునర్నిర్మించగలవు. మోకాలి గుజ్జు లోపం, గాయంతో బాధపడుతున్న రోగులపై మూల కణాల చికిత్స అత్యంత సానుకూల ప్రభావం చూపగలదని వైద్యులు తెలిపారు. ఈ రెండు థెరపీలు శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఫలితాలివ్వడం వల్ల, బాధింప రోగులకు మెడిసిన్ రహిత వైద్యానికి దారితీస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విధానాలు పూర్తిగా ప్రామాణికంగా అవ్వాలంటే ఇంకా మరిన్నిక్లినికల్ పరిశోధనలు అవసరం. ఖరీదు విషయంలో రెండు చికిత్సలు మధ్య




తరహా కుటుంభికులకు అందుబాటులో ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరింత సామాన్యీకరణ జరగవచ్చని ఆశాభావం వ్యక్తమవుతోంది.

### న్యూలైఫ్ హాస్పిటల్ లో ..

తక్కువ శస్త్రచికిత్సలు – ఎక్కువ సహజత ఉన్న ఈ రేడు థెరపీ విధానాలు ఇప్పుడు మన జిల్లాలోని ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి. సరిగ్గా మూడు వరాల క్రితం కంటి కింద భాగంలో లోతన గాయం తో బాధపడుతున్న ఓ యువకుడికి ఇ తరహా వైద్యం తోనే సాధారణ స్థితికి తిసుకోచ్చారు న్యూలైఫ్ హాస్పిటల్ బృందం. డా . శంకర్ నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ అరుదైన శస్త్రచికిత్స థెరపీ విజయవంతమయ్యిందని వారు పేర్కొన్నారు. గాయం తక్షణమే మానిపోవాలి అనేది కేవలం ఆకాంక్ష మాత్రమే కాదు – ఇప్పుడు అది సాధ్యమయ్యే హోదాలోకి వస్తోంది," అని డా. శంకర్ నాయక్ వ్యాఖ్యానించారు. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు, ప్రభుత్వ సహకారం, మరియు ప్రజల్లో అవగాహన పెరిగితే, ఇది మన ఆరోగ్య సంరక్షణ పథకానికి ఓ నూతన అధ్యాయంగా నిలుస్తుందని అయన అభిప్రాయపడ్డారు.

## ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం



(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా కార్యక్రమాలతో ప్రజలకు భరోసా ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు అనేక కార్యక్రమాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని రానున్న కాలంలో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కొమరారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మాణిక్యారం గ్రామపంచాయతీలో హైస్కూల్ ఏర్పాటు కోసం గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మాజీ వైస్ యంపిపి మండల రాము, యంపిడిఓ దన్ సింగ్, మండల అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, పూనెం సురేందర్, కిన్నెర నరసయ్య, తాటి బిక్షం, పులిగళ్ల మాధవరావు, చెన్నూరి కృష్ణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చేపల బోన్ లెస్ కట్

- **విధానం పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ద్వారా ఆదాయ మార్గాలను వివరించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

(మొదటి పేజీ తరువాయి...)






ద్వారా చికెన్ టిక్కా లాంటి రక రకాల వంటకాలు, ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అం దించడం, ఆదాయాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. అదేవి ధం గా చేపల తలలు, మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి జిల్లావాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదా యం రెండూ సంపాదించుకోవచ్చునని, మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడ టం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొంద వచ్చని తెలిపారు.ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు, ఎస్ హెచ్ జి మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహా రం అం దించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుం బాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## పాల్వంచ బస్టాండ్ వద్ద వరద నీరు ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు





**పాల్వంచ(టౌన్ )జులై. 1,ప్రజాజ్యోతి:** పాల్వంచ బస్టాండ్ అవుట్ గేట్ వద్ద వర్షం పడినప్పుడల్ల మూకాళ్ల లోతుకు నీరు నిలిచిపోతుంది. ప్రయానికులు తీవ్రమైన అసౌకార్యానికి గురవుతున్నారు ఇది డ్రైనేజీ వ్యవస్థ లోపం వల్ల జరుగుతుందని స్థానికులు అంటున్నారు, మున్సిపల్ ఆదికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో ప్రజలు అసహనం, వ్యక్తం చెస్తున్నారు. ఈ సమస్యను శాశ్వత పరి స్కారం కల్పించాలని వారు కోరుతున్నారు.

## ఇంత దౌర్జన్యమా నీకేం సంబంధం అని కూలగొట్టిస్తావు.

(మొదటి పేజీ తరువాయి...)

చెందిన కురిచేటి రామచంద్రమూర్తి అతని కుటుంబ సభ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని గోదావరి వరదల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కరకట్ట నిర్మించిందని, కరకట్ట నిర్మాణం సమయంలో ప్రభుత్వం భూమిని సేకరించి మిగిలిన భూమిని ఇరిగేషన్ శాఖకు అప్పజెప్పడం జరిగిందన్నారు. అప్పటినుండి ఆ స్థలంలో కొంతమంది నిరుపేద వ్యక్తులు కొబ్బరి కాయల వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ షాపుల వెనకాల కొంత స్థలం కలిగిన కురిచేటి రామచంద్రమూర్తి తను నిర్మించే భవనానికి ఈ షాపులు అడ్డు ఉన్నాయని కారణంతో పేద ప్రజలు నిర్వహించుకుంటున్న కొబ్బరి షాపులను అత్యంత దుర్మార్గంగా వర్షం వచ్చే సమయంలో కూల్చివేయడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మీ చేతనైంది చేసుకోండని మూర్ఖంగా ప్రవర్తించడం హేయమైన చర్యని ఆయన అన్నారు. అసలు తనది కాని స్థలంపై తన దౌర్జన్యం ఏమిటని, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కొంత స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఉంటే ఇతనికి వచ్చిన నష్టమేమని ఆయన ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ షాపులను తీసివేయమంటే ఒక అర్థం ఉందని, కానీ ఇతను దౌర్జన్యం చేయడం షాపును కూల్చివేయడం మూర్ఖం అన్నారు. వయసులో పెద్దవారు అనే ఆలోచన విచక్షణ లేకుండా షాపులను కూల్చడం సరికాదని, జోరు వర్షంలో తడుచుకుంటూ వృద్దులు విలపించడం బాధాకరమన్నారు. ఇన్నిసంవత్సరాలు షాపులు నిర్వహించుకుంటున్న వారికి ఒకవేళ అక్కడ షాపులు తీసివేస్తే ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని ఆయన కోరారు. కొబ్బరికాయల షాపులను ధ్వంసం చేసిన వ్యక్తులపై పూర్తి స్థాయిలో విచారించి కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## 104 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు, జులై 1, ప్రజాజ్యోతి:**సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు జూన్ నెలలో నిర్దేశించిన 2.15 లక్షల టన్నులకు గాను 2.24 లక్షల టన్నులతో 104 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 0.77 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం, 0.66 లక్షల టన్నులు రోడ్డు మార్గం, ఆర్సిహెచ్పి ద్వారా 0.58 లక్షల టన్నులతో ఇల్లందు ఏరియాలో 2.01 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. జూన్ నెలలో 20రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని, అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 8.35 లక్షల టన్నులకు గాను 7.52 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 90 శాతం సాధించమని పేర్కొన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులను జియం అభినందించారు.

## కనిపించే దైవం.. వైద్యులు







(మొదటి పేజీ తరువాయి...)

రవి కుమార్ ,ముదిగొండ రామకృష్ణ ,అక్కినేని లోకేష్‌లతోపాటు ఇతర వైద్యులను సన్మానించి ,జ్ఞాపికను అందజేశారు .అనంతరం వారు మాట్లాడు తూ హైదరాబాద్ తరహాలో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన సేవలు అందించే వైద్యులు ఇక్కడ ఉండడం నిజంగా ఏజెన్సీ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుగా సబ్ మార్కెట్ యార్డు

- 40 ఏళ్లలో తొలిసారి మిర్చి కొనుగోళ్లు ప్రారంభం
- అధిక ఆదాయం వచ్చిన వైనం
- మరింత అభివృద్ధి చేస్తే ఆర్థిక ప్రయోజనం
- రైతులకు తగ్గనున్న దూరభారం
- పంటలను అమ్మేందుకు దూరప్రాంతాలకు వెళ్తున్న రైతులు
- ఆ దిశగా ముందుకు సాగాలని పలువురి సూచన





**ఇల్లందు, జులై 1, ప్రజాజ్యోతి:** అరుగాలం కష్టపడి పండించిన పంటకు రైతుకు సరైన ధర, సమయం వృధా కాకుండా ఉండే పరిస్థితులు వచ్చాయి. గత 40 ఏళ్ల ఇల్లందు మార్కెట్ యార్డు ప్రస్థానంలో టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డులో ఫిబ్రవరి 17న పాలకవర్గం, అధికారులు కలిసి మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మిర్చి కొనుగోలు కేంద్రం 28 రోజులు కొనసాగగా 311 మంది రైతులు 2949 బస్తాలతో 983.67 క్వింటాళ్ల మిర్చి పంటను కొనుగోలు చేయడం జరిగింది. సబ్ మార్కెట్ యార్డులో రైతులకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడితే బాగుంటుందని రైతులు కోరుతున్నారు. రాబోయే మార్కెటింగ్ సీజన్ లో అనునిత్యం మార్కెట్ నడిచే విధంగా చర్యలు చేపట్టాలని, వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. ఇలా చేయడం వల్ల రైతులకు దూరభారం తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతూ, రవాణా వ్యయం తగ్గుతుంది.నరుకు అమ్ముకోవడానికి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా త్వరితగతిన పూర్తి అవుతుంది. టేకులపల్లి మండలంలో ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, మిర్చి పంట అధికంగా పండుతాయి. వాటిని అమ్ముకోవడానికి రైతులు ఖమ్మం, కేసముద్రం, మహబూబాబాద్, వరంగల్ వంటి సుదూర ప్రాంతాలలో గల మార్కెట్లకు వెళ్లకుండానే టేకులపల్లి మార్కెట్ యార్డులో అమ్ముకుని అధిక ధర పొందే అవకాశం ఉంది. ముఖ్యంగా టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డులో రైతులు పంటలను ఆరబెట్టుకునేందుకు ఫ్లోరింగ్ సదుపాయం, రైతులకు విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, కార్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సబ్ మార్కెట్ యార్డు కార్యాలయం లేక అటు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన కార్యాలయం ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తే రైతులు, సిబ్బందికి రక్షణ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవనేది వాస్తవం.

**రైతులకు మరింత ప్రయోజనాలు: బానోత్ రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, చైర్మన్, ఇల్లందు**



రైతులకు మరింతగా ప్రయోజనాలు చేకూర్చుతాం. ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనలు, సలహాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మార్కెట్ యార్డ్ ను మరింత అభివృద్ధి చేస్తాం. టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డ్ పనులు దాదాపు పూర్తయ్యాయి. రానున్న సీజన్ లోపు టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డులో రైతులు పండించిన పంటలన్నీ కొనుగోలు చేసేలా చూస్తాం. పాలకవర్గం, అధికారులు చేస్తున్న కృషికి రైతులందరూ మరింతగా సహకరించాలి. ఇల్లందు మార్కెట్ యార్డ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కొనుగోలు చేయడం జరిగింది.

## విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్లు వితరణ చేసిన- దేవీలాల్ నాయక్



**పాల్వంచ(రూరల్ ), జూలై 01,ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో,ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన సందర్భంగా, పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ,విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ఊరి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా లక్ష్యాలను సాధించాలని,పేద విద్యార్థులకు విద్యకు అవసరమైతే తనను సంప్రదించాలని,వారి విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తానని అన్నారు,అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ మాట్లాడు తూ,తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే భవిష్యత్తరాలు అంటే మీ గురించే ని,ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనే, పోరాటం చేసి, ఆత్మబలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నదే మీ గురించని, పోటీతో చదివి లక్ష్యాలను సాధించి, ఉన్నత జీవితం గడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవభక్తుని శ్రీనివాస్,సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామయ్య, అంకయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య,జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాషాగారు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు,జోషి,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉండు స్వామి

- ఆంజనేయస్వామికి ఆయకట్టు రైతుల జలాభిషేకం





**అశ్వారావుపేట, జులై 01, ప్రజాజ్యోతి:** అంకమ్మ చెరువు(పెద్ద చెరువు)కింద పంటలు పండించుకుంటున్న ఆయకట్టు రైతులు వర్షాలు సమృద్ధిగా కురిసి తమ పంటలు బాగా పండాలని చెరువు గట్టుపై కొలువుతీరిన ఆంజనేయస్వామికి 108 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వామి దయవలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంట పండుతు చేతికి అందుతుందన్నారు. మా కుటుంబాలను అంతగా ఆదరిస్తున్న స్వామివారికి ఆయకట్టు రైతుల అందరం జలాభిషేకము నిర్వహిస్తూ స్వామికి నివేదించిన ప్రసాదాన్ని అన్నదానంగా స్వీకరించడం ఆనవాయితీగా వస్తుందని ఇదే ఆనవాయితీని ఎప్పటికీ కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## మైలారం రాగి గనులను పునః ప్రారంభించాలి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు



**లక్ష్మీదేవి పల్లి, జులై 01,(ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని మైలారంలో గల రాగి గనులను పునః ప్రారంభించాలని బిజెపి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ కోరారు. మంగళవారం ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. మైలారంలోని రాగి గనులను మూసి వేయడం వల్ల వేలాదిమంది ప్రజలు జీవనోపాధి కోల్పోయారు అని తెలిపారు . మూసివేసిన రాగి గనుల్లో నిక్షేపాలు ఉన్నాయని, ఆ నిక్షేపాలను వెలికి తీయడం వల్ల పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కున్నేళ్లపాటు ఈ గనులను నిర్వహించడం వల్ల సదరు గనుల్లో ఉద్యోగం చేసుకునే నిరుద్యోగులతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు జీవన భృతి కలుగుతుందన్నారు. పూర్తి గిరిజన ప్రాంతంలో ఉన్న మైలారం రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా మైనింగ్ శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి సదరు రాగి గనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కమిటీ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, బిజెపి టీచర్ సెల్ కమిటీ అధ్యక్షులు హతిరాం నాయక్,బాలాజీ నాయక్, శంభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం.. జాగ్రత్త..

- నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దు,ఆరోగ్యంపై దృష్టిసారించాలి

**భద్రాచలం ,జూలై 1,ప్రజాజ్యోతి :** వానాకాలం వచ్చేసింది. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణం చల్లబడింది. దీంతో వేసవిలో భగభగ మండిన ఎండల నుంచి ఉపశమనం లభించింది. కాలానికి అనుగుణంగా ఆరోగ్యం, ఆహారం, పరిసరాలపై దృష్టిసారించాలి. ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా జీవన శైలిపై ప్రభావం చూపుతాయి. వర్షాకాలంలోనూ ప్రతి ఒక్కరూ కొన్ని జాగ్రతలు తీసుకోవాలి.

**ఆహారం విషయంలో!!!**

రోడ్లపై కనిపించే వేడివేడి మిర్చిలు, పకోడీల జోలికి వెళ్లవద్దు. వారు వాడే నూనె, పిండి, కూరగాయల విషయంలో ఏ మాత్రం కల్తీ జరిగినా, లేదా ఇతర కారణాల చేత పాడైనా అవి కాలేయంపై ప్రభావం చూపుతాయి. దీంతో డయేరియా, కామెర్లు, కలరా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఆహారంపై ఈగలు దోమలు వాలకుండా జాగ్రతలు తీసుకోవాలి. ఈగలు, దోమల మందు తరుచూ చల్లుతుండాలి. అన్నిరకాల పండ్లు. కూరగాయలు నీటిలో శుభ్రంగా కడిగిన తర్వాత వాడుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. వేడి చేసి ఫిల్టర్ చేసిన శుద్ధమైన నీటినే వాడాలి.

**బయటకు వెళ్లేముందు!!!**

బయటకు వెళ్లేముందు గొడుగు తప్పకుండా తీసుకెళ్లాలి. ద్విచక్రవాహనదారులు రెయిన్ కోటుతోపాటు హెల్మెట్ ధరించాలి. సెల్ ఫోన్లు, పెన్ డ్రైవ్లు ఒక ప్లాస్టిక్ కవర్లో వేసుకోవాలి.వర్షాకాలంలో వాటర్ ప్రూఫ్ చెప్పులు,షూ మా వాడితే మంచిది.

**విద్యుత్ అప్రమత్తత!!!**

వర్షాకాలంలో విద్యుత్ పోయిన వెంటనే టీవీ, రిఫ్రిజిరేటర్, కంప్యూటర్ ఇతరాత్ర ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయాలి. కాపర్ వైర్ తో ఎర్తింగ్ చేయించుకోవాలి. పిడుగు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాపర్ యాంటినా ఏర్పాటు చేసుకోవాలి. కాపర్ యాంటినా ద్వారా పిడుగు భూమిలోకి వెళ్తుంది.

**ఆరోగ్యం విషయంలో!!!**

జలుబు, దగ్గు ఉంటే వర్షంలో తడవడం, బయటకు వెళ్లడం చేయకండి. ఆస్తమా,డయాబెటిక్ ఉన్నవారు మరింత జాగ్రతలు తీసుకోవాలి. లేదంటే వారికి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. హెర్బల్ ఛాయ్, యాంటీ బ్యాక్టీరియా ఉన్న చాయ్ ను ఎక్కువగా తాగాలి. అల్లం చాయ్ తాగితే మరీ మంచిది.

**దుస్తులు!!**

షార్ట్ లెంత్ దుస్తులు వాడాలి. మరి వదులుగా ఉండేవి వర్షాకాలంలో వేయకూడదు. ఎయిర్ కండిషన్ గదుల్లో తడిగా ఉన్న బట్టలు వేసుకొని వెళ్లరాదు. ఫంగస్ వంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి.

## రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,జులై 01, ప్రజాజ్యోతి:** రైతులకు కంది విత్తనాలను ఉచితంగా ప్రభుత్వమే అందజేస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కోయగూడెం గ్రామంలో ఇల్లందు ఎ డి ఎ లాల్చంద్ ఆధ్వర్యంలో ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటారని అందులో భాగంగానే ప్రభుత్వంచే రైతులకు ఉచితంగా కంది విత్తనాలను అందిస్తున్నారు. రైతులు విధిగా పంటను మారడం వలన వ్యవసాయ క్షేత్రంలో భూమి మార్పులు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం అన్నట్టుగానే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పచ్చిరొట్ట విత్తనాలు రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాది అని ఎమ్మెల్యే కోరం అన్నారు. ఏ డి ఏ లాల్చంద్ మాట్లాడుతూ కంది సాగు ప్రోత్సహించేందకు ప్రభుత్వం రైతులకు ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేసిందని ఎడిఎ లాల్చంద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వరి సాగుకు బదులు కంది సాగు ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మండాలనికి 21 క్వింటాల కందుల చిరు సంచులను రైతులకు పంపిణీ చేసేందుకు అందించాయన్నారు. విత్తనాలను భూమిలో వేయడానికి మాత్రమే ఇస్తున్నారు. కనుక రైతులు భూమిలో విత్తుకోవాలి కంది విత్తనాలు పురుగు మందుతో విత్తన శుద్ధి చేసి వచ్చినాయి కాబట్టి వాటిని రైతులు తినడానికి వాడరాదు అని ఎడిఎ లాల్ చంద్ రైతులకు తెలిపారు. తమ తమ రైతు వేదిక క్లస్టర్ల ఏఈవోలు విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, ఏఈవో శ్రావణి, జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోరం ఉమా, పోషాలు, మూడు సంజయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 1, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9 , 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న , కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయ న్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 , 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్య పడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం





**ఆళ్ళపల్లి. జులై1. ప్రజాజ్యోతి :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో ఇల్లందు డీఎస్పీ ఎన్ చంద్రబాను మరియు టేకులపల్లి సీఐ టి సురేష్ ఆధ్వర్యంలో అళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదుల, కిచ్చనపల్లి గ్రామాలలో మంగళవారం కమ్యూనిటీ కనెక్ట్ ప్రాగ్రామ్ ను నిర్వహించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. గ్రామాలలోకి తెలియని వ్యక్తులు ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని డీఎస్పీ చంద్రబాను ఆయా గ్రామస్తులకు తెలియజేశారు. ఇటీవల వరుస ఎదురు కాల్పులు, అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు, మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి, మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని, వారికి దూరంగా ఉండాలని తెలిపారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని, క్రీడల్లో రాణించాలని సూచించారు. వర్షాకాలంలో కరెంటు సమస్యలు ఏర్పడి పిల్లల చదువులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో ఈదుల్ల గ్రామంలో పది కుటుంబాలకు, కిచ్చనపల్లి గ్రామంలో నలభై మూడు కుటుంబాలకి సోలార్ విద్యుత్ దీపాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై ఎం సోమేశ్వర్, టీజీఎస్పీ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి



**ఇల్లందు, జులై 1, ప్రజాజ్యోతి:** ఈనెల 3న పాల్వంచ సిపిఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరగనున్న అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్ గౌడ్ కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం అనంతరం విద్యారంగ సమస్యల కోసం నూతన శాస్త్రీయ విద్య విధానం కోసం, చదువుకై పోరాడు చదువుతూ పోరాడు అని నినాదంతో అలుపెరుగని పోరాటాలు చేస్తూ, ఇల్లందు నియోజకవర్గం నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్ సాయి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఈర్ల రవి, శివ, గణేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా డాక్టర్స్ డే



**లక్ష్మీదేవిపల్లి, జులై 01, ప్రజాజ్యోతి :** స్థానిక లక్ష్మీదేపల్లి లో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. భారతరత్న డాక్టర్ బిదన్ చంద్రరాయ్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అంజలి ఘటించారు. "వైద్యో నారాయణ హరి". అనే సూక్తి సమాజంలో వైద్యుల యొక్క గొప్పతనాన్ని మరియు అవసరాన్ని తెలియజేస్తుందన్నారు. సమాజ సేవలో వైద్యులు ముందుంటారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని తెలిపారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి జగదీష్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, సూర్యనారాయణమూర్తి మరియు వైస్ ప్రిన్సిపల్ సౌజన్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు అమోఘం : ఎంపీడీవో



**బూర్గంపహాడ్, జూలై 1( ప్రజా జ్యోతి ) :** ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల సేవలు అమోఘమని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన ట్రస్టు నిర్వాహకులతో కలిసి వైద్యురాలు లక్ష్మిసాహితీ, వైద్య సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని, ఎండ, వాన, రాత్రి, పగలు తేడా లేకుండా రోగులకు వైద్యసేవలందిస్తున్న వైద్యులు నిజంగా ప్రాణ దాతలని కొనియాడారు. అదేవిధంగా చేయూత ట్రస్టు అభ్యాగులు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు తమవంతు ఆర్థికసాయం అందిస్తూ మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయడం గొప్పవిషయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, వైస్ చైర్మన్ నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి రాజేష్, సహాయ కోశాధికారి గాదె నర్సిరెడ్డి, సభ్యులు శెనగ మల్లేశ్వరరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఆయుర్వేద వైద్యులు జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి భవాని, హెచ్వీలు రమణ, వెంకటనర్సమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో....

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో డాక్టర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు చెన్నం సత్యనారాయణతో పాటు గ్రామీణ వైద్యులు విష్ణు, ప్రసాద్లతో పాటు పలువురు వైద్యులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రోగుల ప్రాణాలను కాపాడేది వైద్యులు అని, వైద్యులు ప్రాణదాతలుగా ప్రజలు కొనియాడుతున్నారన్నారు. వైద్యులు వృత్తి ధర్మాన్ని కొనసాగించి రోగుల ప్రాణాలను కాపాడటమే వృత్తిగా పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవీబీ.చారి, శిరీషారెడ్డి, డేగల ధర్మయ్య, కన్నెపల్లి శివ, పాషా, ప్రభాకర్, మాడుగుల హరీష్, మోతీరు పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

- సమ్మె నోటీసు అందించిన ఆశాలు



**బూర్గంపహాడ్, జూలై 1 (ప్రజా జ్యోతి):** జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల సంఘం బాధ్యులు మంగళవారం మోరంపల్లి బంజర్ పీహెచ్సీ వైద్యురాలు లక్ష్మి సాహితికి సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ కార్మికవర్గం అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను హరించేలా 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్కోడ్లుగా తెచ్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు.లేబర్ కోడ్లు అమలైతే కార్మిక వర్గాలకు, ఆశావర్కర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కేంద్రం తీసుకువచ్చిన లేబర్కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ మెడికల్ లీవులు, సీనియారిటీని బట్టి ఆశాలను ఏఎన్ఎంలుగా గుర్తించాలని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు బుచ్చమ్మ, సుగుణ, శ్రీలత, ప్రమీల, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని సారపాక బిల్డింగ్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులను అన్యాయం చేసేందుకు లేబర్ కోడ్లు తీసుకు వచ్చిందని వీటిని వెంటనే రద్దుచేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ సలహాదారు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను బలి పశువులు చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లను కేంద్రం తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక రంగాలన్నీ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరాల రామకృష్ణ, సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం, పెయింటర్ యూనియన్ అధ్యక్షులు ఎస్.శ్రీను, కోశాధికారి మల్లయ్య, రమణయ్య, వెంకన్న, ఇండిపెండెంట్ యూనియన్ కార్యదర్శి కృష్ణార్జున రావు, వరాల పూర్ణ, అల్లాడి శ్రీను, పల్లపు శ్రీను, వెంకటయ్య, శివ, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్, వీరభద్రచారి పాల్గొన్నారు.

# వైద్య వృత్తిని అత్యంత పవిత్రమైనది

- బండారు చంద్రరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కారం.
- ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆది మోహన్ రావు ఐఎంఏ అధ్యక్షులు



**భద్రాచలం టౌన్,జులై 1 (ప్రజాజ్యోతి):** భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజలకు కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యులేనని డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బండారు చందర్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గుప్తా కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం వైద్యులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ కనీస రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో కూడా ఏజెన్సీ ప్రాంతానికి సుదీర్ఘ దూరాల నుండి వచ్చి మరి వైద్యాన్ని మొదటి తరం వైద్యులు అందించారని గుర్తు చేశారు. బండారు చందర్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో నిర్వహించిన ఐసోలేషన్ సెంటర్ కి ఈ ప్రాంత వైద్యులు నిస్వార్ధంగా ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 250 మందిని రక్షించారని గుర్తు చేశారు. వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది. మచ్చ వెంకటేశ్వర్లు అన్ని అన్ని వృత్తులోకెల్లా వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని రోగి వైద్యులను ప్రత్యక్ష దైవంగా చూస్తారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీయమని అదే సందర్భంలో వైద్య వృత్తిని మానవీయ కోణంలో చూడాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ మెరుగైన వైద్యం అందాలని సిపిఐ ఎం ప్రజాప్రతినిధులు అనేక రూపాలలో కృషి చేశారని కుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాబురావు హయాంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా ఈ ప్రాంత వైద్యులను సత్కరించడం గర్వకరం అని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది. డాక్టర్ ఆది మోహన్ రా వు ఐఎంఏ అధ్యక్షులు వైద్య వృత్తిని లాభపక్షతో కాకుండా పవిత్రమైన వృత్తిగా భావించి స్వీకరించామని వైద్యులుగా ఈ ప్రాంతంలో ఆదివాసి ప్రజలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ ఆది మోహన్ రావు అన్నారు. ఇక్కడ పనిచేసె వైద్యులకు రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు ప్రతి ఒక్కరు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సహకారంతోనే స్వేచ్ఛ వాతావరణం లో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించగలుగుతున్నామని భద్రాచలం వైద్యుల బృందం తరపున ఈ ప్రాంత రాజకీయ పార్టీల కు స్వచ్ఛంద సంస్థలకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మోహన్ రావు స్పష్టం చేశారు. 24 గంటలు తీరికలేకుండా గడుపుతున్న వైద్యులకు వైద్యుల దినోత్సవ సందర్భంగా గుర్తించి మా సేవలను అభినందిస్తున్న బండారు చందర్రావు ట్రస్ట్ కి ఐఎంఏ తరపున అభినందనలు తెలుపుతున్నామని మోహన్ రావు అన్నారు. అనంతరం మారుతీ పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కుంజా బొజ్జి నుండి మీడియం బాబురావు వరకు ఈ ప్రాంతంలో వైద్య రంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు సిపిఐ ఎం తరపున సహకరించాలని కోరారు. అనంతరం వైద్యులకు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమోటోతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి బండారు చందర్రావు ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన వహించగా జిల్లా ట్రస్టుల కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి రైతు సంఘం నాయకులు ఎలమంచి వంశీకృష్ణ ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి , జిఎస్ శంకర్రావు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, డాక్టర్ పి సోమయ్య,డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ నారాయణ, డాక్టర్ కాపుల రవికుమార్,డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన,డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ సబితా రెడ్డి, డాక్టర్ గీతా పావని, డాక్టర్ పవన్ రెడ్డి,డాక్టర్ కృష్ణ ప్రసాద్,డాక్టర్ వాసవి,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ సురేష్ కుమార్,డాక్టర్ అజిత్ రెడ్డి, డాక్టర్ సత్యం,డాక్టర్ సంతోష్, డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం కల్చరల్ , జూలై 1,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం



నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## మోతాదుకు మించి యూరియ వాడొద్దు - ఎడిఎ లాల్ చంద్



**టేకులపల్లి, జులై 01, ప్రజాజ్యోతి :** మోతాదుకు మించి యూరియ పత్తి పంట, మొక్కజొన్న పంటలలో వాడొద్దని ఇల్లందు ఏడీఏ లాల్చంద్ అన్నారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదికలో ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో మంగళవారం పంటలలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఎ లాల్చంద్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పత్తి, మొక్కజొన్నలో అధికంగా యూరియా వాడుతున్నారు. యూరియాను ఎక్కువ మోతాదులో వాడడం వల్ల నేల,పంటలకు హాని కలుగుతుంది. గింజల నుంచి మొట్టమొదటిగా వేరు వ్యవస్థ వస్తుంది. వేర్లు అభివృద్ధి చెందడానికి భాస్వరం అవసరం ఉంటుంది. దానికి తొలకరి దశలో డిఏపి 20:20:0:13, 28:28, 14:13:14 వంటి ఎరువులలో నత్రజని, భాస్వరం, పొటాషియం ఉంటుంది. ఈ ఎరువులలో యూరియా కలిపి పంటకు అందించవద్దు అని వారు తెలిపారు. గింజ వేసిన 25 రోజుల తర్వాత నానో యూరియా చేసుకోవచ్చని తెలిపారు.నానో యూరియా పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం ఉంది అని వారు తెలిపారు.నానో యూరియా పిచికారి చేయడం వలన పోషకాలు వృధా అయ్యే అవకాశం లేదని వారు తెలిపారు. నానో యూరియా, నానో డిఏపి కలుపుకొని పంటకు పిచికారి చేయడం వల్ల చాలా ఉపయోగం ఉంటుందని వారు తెలిపారు. బస్తాలలోని ఎరువులు పంటలకు వేయడం వల్ల వర్షానికి కొట్టుకుపోతాయి. ఎరువు ఆవిరై వృధా అయిపోయే అవకాశం ఉందని వారు తెలిపారు. 65 రోజుల 45 కేజీల బస్తాను, రెండు దఫాలుగా యూరియాను వాడుకోవాలి. 65 రోజులకు 22 కేజీల యూరియాను వాడాలి. దాని తర్వాత 85 రోజులకు మరొక 23 కేజీల మిగిలి ఉన్న యూరియాను వాడుకోవాలి.ఈ రెండు దఫాలుగా వాడే యూరియాకి పొటాషియం కలుపుకోవాలి అని రైతులకు తెలియజేశారు. పంటలకు నత్రజనిని పచ్చి రొట్ట రూపంలో, అజోల్లా రూపంలో, సేంద్రియ ఎరువు రూపంలో, బయోచార్ లతో కలిపితే సేంద్రీయ కర్బనం పెరిగి సూక్ష్మక్రిములకు మంచి ఆహారంతో పాటు వాటి సంఖ్య పెరిగి సారవంతంగా తయారయ్యి మంచిని దిగుబడి పొందే అవకాశం చాలా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, ఏఈఓ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఈవో కార్యాలయంలో ఘనంగా వనమహోత్సవం





**భద్రాచలం, జూలై 1,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం ఈవో కార్యాలయం ఆవరణలో రాష్ట్ర దేవాదాయ కమీషనర్ ఉత్త ర్వుల మేరకు మంగళవారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈవో కార్యాలయం ఆవరణలో ఆలయ ఈ వో రమాదేవి అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షిస్తే ఆక్సిజన్ పెరుగుతుందని, మానవ మనుగడకు పర్యావరణ పరిర క్షణే ప్రధానమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు భవానీ రామకృష్ణ, శ్రావ ణ్ కుమార్ , ఈఈ రవీంద్రనాథ్, సీసీ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**భద్రాచలం ,జూలై 1,ప్రజాజ్యోతి :**భద్రాచలం రాజావీధిలో చిన్న జియర్ స్వామి మఠం నందు డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు . ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు . లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం ఉన్నవైద్యులందరిని ఆహ్వానించి వారు చేస్తున్న సేవలకు గుర్తించి వారికి ఘనంగా శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ కాంతారావు, డాక్టర్ నారాయణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ విజయ రావు,డాక్టర్ ప్రమీల రాణి, డాక్టర్ స్పందన, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ లోకేష్ డాక్టర్ శ్రీకాంతి, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ నీలిమ, డాక్టర్ అలీన శాంతి, డాక్టర్ మౌనిక, డాక్టర్ గీతా పవన్, డాక్టర్ పవన్ లు ఉన్నారు.

## వైద్యులకు వందనం

- **డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ అశ్వారావుపేట**





**అశ్వారావుపేట, జూలై 01, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రంలోని పలువురు వైద్యాధికారులను డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు విజయ్, సీనియర్ ప్రైవేట్ డాక్టర్లు నాగేశ్వరరావు, భూక్య ప్రసాద్, భూక్య జ్యోతి, చందా సురేష్ తదితరులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అశ్వారావుపేట అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరూ డాక్టర్లు గౌరవించాలని, తద్వారా వారు ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తారన్నారు. మంచి ఆహారపు అలవాట్లు జీవనశైలిని అలవర్చుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఉత్తమ వైద్యుల సహకారంతో వారి సలహాలు,సూచనలు తీసుకుంటూ జీవనాన్ని కొనసాగించేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి సురేష్ ట్రెజరర్ బ్రహ్మ రావు లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు చలపతిరావు, దూబగుంట్ల దుర్గారావు, కంచర్ల సత్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు శంకర్ ను ఆదర్శంగా తీసుకోవాలి







- **పౌర సన్మానం లో పాల్వంచ డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి**

**పాల్వంచ(రూరల్),జులై 01, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఉద్యోగులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన భుక్యా శంకర్ ను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహించాలని పాల్వంచ ఫారెస్ట్ డివిజన్ అధికారి దామోదర్ రెడ్డి అన్నారు. శంకర్ గత 37 సంవత్సరాలు అటవీశాఖలో వివిధ హోదాల్లో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భం గా మంగళ వారం పాల్వంచ ఫారెస్ట్ మీటింగ్ హాల్లో మిత్రులు ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమం లో దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...శంకర్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారనీ,అధికారుల పట్ల వినయ విధేయతల తో మెలిగిన తీరు ప్రశంసనీయ మన్నారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు లోగాని శ్రీనివాస్,జర్నలిస్టు శనగ రామచందర్ లు అభినం దించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పాల్వంచ మిత్రుల సమక్షంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో డీ.సీ.యమ్.యస్ మాజీ చైర్మన్,మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,సాదం రామకృష్ణ ,రేంజర్ సురేష్,డీ.ఆర్.ఓ క్రాంతి,సోదరులు పంచాయతీ రాజ్ డీఈ రామకృష్ణ,బీఆర్ఎస్ నాయకుడు చంద్ర శేఖర్ (చందు ),పాల్వంచ పట్టణ ప్రముఖులు మహిపతి రామలింగం,తాండ్ర రాంబాబు,బరగడి దేవదానం, జలసూత్రం భాస్కర్ రావు,కనగాల అనంతరాములు,మచ్చా శ్రీనివాసరావు, నరసింహ కుమార్,శివ ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు,బత్తుల వెంకటేశ్వర్లు,జూపూడి ప్రభాకరరావు,గంధం నర్సింహారావు,గంధం యాదగిరి, వేమారెడ్డి,పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్బురాం, జర్నలిస్టులు గుమ్మడవెల్లి నర్సింహారావు,తోట శ్రీను,పోటు పుల్లారావు,జీవీ రత్నం,దాసు,మస్నా శ్రీను,బర్ల వెంకట్రావ్,సమ్మిడి జనార్ధన్ రెడ్డి,రేగళ్ల శ్రీను, సాంబయ్య,వాసుమళ్ల సుందర్ రావు,తాళ్లూరి సత్యనారాయణ,ఇజ్జగాని రవి గౌడ్,చంద్ర రవి,ముడిక శ్రీను, గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి,బాలు నాయక్,డిష్ నాయుడు,దొప్పలపూడి సురేష్,డాక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.అందరూ పూల మాలలు,శాలు వాలు కప్పి,జ్ఞాపికలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి







**భద్రాచలం ,జూలై 1,ప్రజాజ్యోతి :**డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సైలు తిరుపతి, స్వప్న, రామకృష్ణలు అన్నారు. మంగళవారం పట్టణంలోని రామాలయం ప్రాంతంలో మదరెథెరిస్సా చారిటబుల్ ట్రస్టు, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్, శ్రీసీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ ఎస్సైలు తిరుపతి, స్వప్న, రామకృష్ణలు హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాలు యువత, ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దన్నారు. మాదకద్రవ్యాల మత్తులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని, వీటి నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టేందుకు బాధ్యతగా ముందుకు రావాలని, సమాజం పట్ల అందరూ బాధ్యతతో వ్యవహరించాల న్నారు. ప్రతి వాహనదారుడు వాహన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నా రు. ఈ కార్యక్రమంలో మదరెథెరిస్సా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొప్పుల మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సిందా, ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల శ్రీను, రామ్మూర్తి, రాంబాబు, ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్, చార్టర్డ్ అకౌంట్స్ దినోత్సవం



**భద్రాచలం, జూలై 1,ప్రజాజ్యోతి :**జాతీయ వైద్యులు, చార్టర్డ్ అకౌంటెంట్ల దినో త్సవాన్ని భద్రాచలం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్ లోని 141 బెటాలి యన్ సీఆర్పీఎఫ్ క్యాంపులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ హాజరై వైద్యులు, ఆర్థిక నిపుణుల సేవలను కొనియాడుతూ రోటరీక్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, వైద్యులు జగదీష్, సాత్విక, భరణి, నిఖిత, అజిత్ రెడ్డి , సాయితేజరెడ్డి, మౌనికారెడ్డి, స్పందన, లోకేష్, సంతోష్, విజయ్, నజిల్ మహ్మద్, షంషాద్, ఆర్థిక నిపుణులు సౌజన్య, బాలకృష్ణ, మహేం ద్రలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు వీరయ్య, రాజారెడ్డి, రఫి, జకరయ్య, మునికేశవ్, నాగేశ్వరరావు, ప్రభాకరుప్త, చలపతి, నర్సింహారావు, శంకరరెడ్డి, విద్యాసాగర్, వందవాసు శ్రీనివాస్, రాజశేఖర్, విక్టోరియా, వెంకటేశ్వర్లు, రాజేష్, సాంబశివ, స్వరూప్ లు పాల్గొన్నారు.